లక్ష్యాల మేరకు గ్రామాలలో నిర్దేశించుకున్న గడువులోపు

రీ సర్వే పక్రియను మరింత వేగవంతం చేయాలి

- గ్రౌండ్ ట్రూతింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి హద్దురాళ్ళు నాటే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

- సి.సి.ఎల్.ఏ. స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సాయిప్రసాద్

విశాలాంధ్ర- తిరుపతి : లక్ష్యాల మేరకు గ్రామాలలో నిర్దేశించుకున్న గడువులోగా రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేసేలా చూడాలని సి.సి.ఎల్.ఏ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జి.సాయిప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు. గురువారం సి.సి.ఎల్.ఏ కార్యాలయం నుండి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రీ సర్వే కార్యాచరణ, అమలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కన్ఫరెన్స్ నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, జె.సి. డి.కె.బాలాజీ, డి.ఆర్.ఓ. శ్రీనివాస రావు, జిల్లా సర్వే అధికారి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా సి.సి.ఎల్.ఏ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ మాట్లాడుతూ.నాణ్యతా ప్రమాణాల తనిఖీ, గ్రౌండ్ ట్రూతింగ్, ఫైనల్ ఆర్ ఓఆర్, డ్రోన్ ఫ్లయింగ్ తదితర ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. నిర్దేశించిన గడువులోగా గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను పూర్తి స్థాయిలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. హద్దు రాళ్ళు నాటే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్రోన్ ఏరియల్ ఫ్లయింగ్ సకాలంలో పూర్తి చేయాలన్నారు. బౌండరీ కన్ఫర్మేషన్, ఏరియా వ్యాలీడేషన్, సర్వే పూర్తి, ఫైనల్ రెవిన్యూ రికార్డు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్, ఫైనల్ ఆర్ ఓఆర్, 13 నోటిఫికేషన్ తదితర ప్రక్రియలన్నీ కూడా పురోగతి కనిపించాలని సూచించారు. వీడియో కన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులతో మాట్లాడుతూ.. రీ సర్వే ప్రక్రియలో భాగంగా జిల్లాలో 1050 గ్రామాల్లో గాను 250 గ్రామాలలో డ్రోన్ ల ద్వారా రీ సర్వే ప్రక్రియ పూర్తి కాగా మిగిలిన గ్రామాలలో కూడా పనులను పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియ కూడా గడువులోపు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.

శ్రీసిటీ ఎండీకి 'దిమోస్ట్ ప్రామిసింగ్ బిజినెస్ లీడర్స్ ఆఫ్ ఆసియా' అవార్డు

విశాలాంధ్ర- సత్యవేడు: ఎకనామిక్ టైమ్స్‌కు చెందిన ఈటి ఎడ్జ్‌సంస్థ నిర్వహించిన "ది ఎకనామిక్ టైమ్స్ ఏషియన్ బిజినెస్ లీడర్స్ కాంక్లేవ్ 2022-2023" 7వ ఎడిషన్ అవార్డ్స్ కార్యక్రమంలో శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి ప్రతిష్ఠాత్మక 'ది మోస్ట్ ప్రామిసింగ్ బిజినెస్ లీడర్స్ ఆఫ్ ఆసియా' అవార్డు లభించింది. ముంబైలో జరిగిన కార్యక్రమంలో అవార్డునుప్రదానం చేశారు. వ్యాపారవిస్తరణలోదేశ విదేశా లలో పెనుప్రభావాన్ని చూపి నఅసాధార ణనాయక త్వానికి గుర్తింపుగా ఈఅవార్డునుఅందిం చారు.ఎకనామిక్ టైమ్స్ అవార్డు పట్ల డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. దేశంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన 'గ్లోబల్ బిజినెస్ హబ్'గా శ్రీసిటీని స్థాపించడంలో తమ బృందం సమిష్టి కృషి, విశిష్ట ఆలోచనా విధానానికి గుర్తింపుగా దీనిని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.దేశంలోని ప్రధాన కార్పొరేట్ గమ్యస్థానా లలో ఒక టిగా, విదేశీ బహుళజాతి సంస్థల పెట్టుబడులను ఆకర్షించే సామర్థ్యం గల భారతదే శంలోని 'తయారీకి పది అత్యుత్తమ ప్రాంతాలలో' ఒకటిగా నిలిచిన శ్రీసిటీ,'మేక్ ఇన్ ఇండియా' ప్రచారానికి నిజమైనచోదకశక్తిగా దేశ విదేశీ ప్రముఖపరిశ్రమలకుపుట్టినిల్లుగా మారిందన్నారు. నేడు తనకు దక్కిన ఈ గౌరవాన్నిమా టీమ్ మొత్తానికి అంకితం చేస్తున్నట్లు తెలి పారు.కాగా, కార్పొరేట్ లీడర్లు, దార్శనికులు, సంస్థల పురోగతిలోఅసాధారణప్రతిభ కనబరిచిన వారినిఈ కాన్క్లేవ్ లో సత్కరించారు. శ్రీసిటీ ఎండీతో పాటు మనీష్ తివారీ (అమెజాన్), అభిషేక్ గంగూలీ (ప్యూమా), సందీప్ సాంగ్వాన్ (క్యాస్ట్రోల్ ఇండియా), వికాస్ ఆనంద్ (డిహెచ్ఎల్ సప్లై చైన్), ఎస్.కృష్ణన్ (టిఎన్ మెర్కంటైల్ బ్యాంక్), తపన్ సింఘేల్(బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్), హిమాన్షు టాండన్ ఇండియా), సైమన్ జార్జ్ (కార్గిల్ ఇండియా), వివేక్ కుమార్ దేవాంగన్, శరద్ అగర్వాల్ (లంబోర్గిని ఇండియా), శ్రీకృష్ణ,రామకార్తికేయన్ (హెక్సావేర్ టెక్నాలజీస్) కూడా ఈ అవార్డులు అందుకున్న వారిలో వున్నారు.

చక్కెర కర్మాగారాన్ని సిదిలం చేయకండి

కర్మాగారాన్ని ప్రైవేటు చేతుల్లో పెట్టొద్దు : చెఱుకు రైతులు

విశాలాంధ్ర - రేణిగుంట : శ్రీ వెంకటేశ్వర సహకార చక్కెర కర్మాగారంను కర్మాగారాన్ని ప్రైవేటు చేతుల్లో పెట్టి సిదిలం చేయొద్దని చెఱుకు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రేణిగుంట మండలం గాజులమండ్యం పారిశ్రామిక వాడ లోని శ్రీ వెంకటేశ్వర సహకార చక్కెర పరిశ్రమను ప్రైవేటు చేతుల్లో పెట్టద్దంటూ చెరుకు రైతులు కర్మాగారం ముందు గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెఱుకు రైతులు మాట్లాడుతూ ఒకప్పుడు లాభాలతో నడిచిన శ్రీ వెంకటేశ్వర సహకార చక్కెర కర్మాగారం ఇప్పుడు శిథిలా వ్యవస్థకు చేరుకోవడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ పరిశ్రమలో దాదాపు 11 వేల మంది రైతులు షేర్ హెూల్డర్ లు ఉన్నారు. ఈ పరిశ్రమ కు దాదాపు చుట్టు పక్కల ఉన్న నియోజకవర్గాల నుండి దాదాపు 15 వేల మంది రైతులు చెఱకును సరఫరా చేస్తారని తెలిపారు. ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్నప్పుడు ఫ్యాక్టరీని ఎన్ని కష్టాలు వచ్చిన నడిపిస్తానని మాట ఇచ్చారని కానీ ఆ మాట నిలబెట్టుకోలేదని అన్నారు. ఈ ప్రభుత్వం అధికారం రాకముందు ఇప్పటి పర్యాటకశాఖ మంత్రి రోజా చక్కెర సహకార కర్మాగారం మూతపడడంపై రెండుసార్లు ధర్నా కూడా చేశారని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక పర్యాటక శాఖ మంత్రి రోజా ఫ్యాక్టరీకి మళ్లీ పూర్వ వైభోగం తెస్తామని మాట ఇచ్చి ఇప్పుడు ఆ మాటని రోజా తుంగలో తొక్కారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కర్మాగారంపై ఎన్నో కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. కర్మాగారం మూత పడటంతో రైతులే కాక ఉద్యోగులు, కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో ఫ్యాక్టరీ నేడు శిథిలావస్థకు చేరుకోవడం బాదాకరమన్నారు.చుట్టుపక్క ఉన్న చెరుకు రైతులందరూ చాలా దూరం వెళ్లి గిట్టుబాటు లేని ధరలతో చెరుకు రైతులు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి శ్రీ వెంకటేశ్వర సహకార చక్కెర కర్మాగారాన్ని పరిశీలించి క్రషింగ్ ప్రారంభమయ్యేలా చూడాలని చెరుకు రైతులు డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్‌కి భారతరత్న ప్రకటించాలి

ఏఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : భగత్ సింగ్ వర్ధంతి, జయంతిని ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గూడూరు రెండవ పట్టణంలో ఐటిఐ కళాశాలలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో గురువారం షహీద్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి 92వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. శశి కుమార్ లు మాట్లాడుతూ యువతకు ఉత్తేజం పోరాట కాంతి కిరణం షహిద్ భగత్ సింగ్ అన్నారు. భగత్ సింగ్ 23 సంవత్సరాల వయసులో భారతదేశం కోసం ప్రాణత్యాగం చేసిన మరణం లేని అమరుడు, బ్రిటీష్ ముష్కరుల గుండెల్లో దడ పుట్టించి ధైర్యానికి సాహసానికి త్యాగనిరతికి భగత్ సింగ్ నిలువెత్తు నిదర్శనమయ్యాడన్నారు. 2008లో ఇండియా టుడే నిర్వహించిన సర్వేలో గొప్ప భారతీయుడుగా భగత్ సింగ్ ఎన్నికయ్యాడన్నారు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని ప్రాణ బిక్ష పెట్టమని వేడుకుంటే ఉరిశిక్ష తప్పుతుందని తెలిసినా ఉరి కంబాన్ని ముద్దాడిన ధీరుడు భగత్ సింగ్ అన్నారు. చివరికి జైలు శిక్ష అనుభవిస్తూ కూడా జైల్లో రాజకీయ ఖైదీలకు సరైన సమానమైన హక్కులు ఇవ్వాలని 64 రోజులు నిరాహార దీక్షలు చేసి హక్కులు సాధించినటువంటి వీర యోధుడు భగత్ సింగ్ నేటి యువతకు వేగుచుక్కలా నిరంతరం స్ఫూర్తిని అందిస్తున్న చిరస్మరణీయుడు అన్నారు. దేశం కోసం పీడిత జన విముక్తి కోసం స్వాతంత్ర లక్ష్యం కోసం ప్రాణార్పణ చేసిన సజీవ అమర వీరుని జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విజ్ఞతితో ఆలోచించి షహిద్ భగత్ సింగ్ జయంతి (సెప్టెంబర్ - 27) న, వర్ధంతి (మార్చి - 23) న ప్రభుత్వ అధికారికంగా నిర్వహించి భగత్ సింగ్ ని భారతరత్నగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు, ఏఐవైఎఫ్ నాయకులు, ఏఐఎస్ఎఫ్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ జీవితం నేటి యువతరానికి ఆదర్శం కావలి

మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విశ్వనాథ్, సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి

విశాలాంధ్ర - తిరుపతి: భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా ,స్థానిక తిరుపతిలోని అన్నమయ్య సర్కిల్ నుంచి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ అద్వర్యం లో బైరాగి పట్టేడ లోని ఎంజీఎమ్ స్కూల్ వరకు క్యాండిల్స్ ర్యాలీ నిర్వహించి భగత్ సింగ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది...ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లు బండి చలపతి, కత్తి రవి మాట్లాడు తూ.మన దేశాన్ని,రాజ్యాంగాన్ని మతోన్మాద శక్తుల దాడుల నుండి పరిరక్షించుకుని సమైక్య ఆధునిక భారతాన్ని నిర్మించుకోవడానికి మన మంతా కలిసికట్టుగా కదలాలని ఈ సందర్భంగా ప్రతిన పూనుదాం .ఈ దిశగా మనం సాగిస్తున్న పోరాటాలను,కృషిని ముమ్మరం చేద్దాం ఆయన ఆశయాల కోసం పోరాడుదాని విద్యార్థులు యువత రా నికి పిలుపునిచ్చారు.లిఈ సందర్భంగా గురువారం ఉదయం పది 30 నిమిషాలకు తిరుపతి బైరాగి పట్టెడి గంధమనేని శివయ్య భవనం వద్ద భగత్ సింగ్ పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఆధునిక,సమైక్య భారతదేశాన్ని నిర్మించుకునే కృషికి బీజం వేసినవాడు భగత్‌సింగ్. భారత జాతీయోద్యమంలో ఒక పెద్ద మథనం జరుగు తున్న కాలమది. 1920-21లో సహాయ నిరాకరణోద్యమానికి గాంధీజీ పిలుపునిచ్చారు. ఆ ఉద్యమం దేశవ్యాప్తంగా సాగుతున్న కాలం లోనే 'చౌరీ చౌరా' ఘటన జరిగింది.ఈ ఘటనతో గాంధీజీ,భావి పాలక వర్గాలు ఒక్కసారి ఉలిక్కిపడి అప్రమత్తం అయ్యారు. దేశ ప్రజలలో లేస్తున్న విప్లవ వెల్లువను అదుపు చేయకపోతే తమకు భవిష్యత్తులో ప్రమా దం తప్పదని భావించారు.ఆ విప్లవ జ్వాల చెలరేగితే దేశాన్ని బ్రిటిష్ వలస పాలనా బంధాల నుండి విముక్తి చేయడంతోబాటు స్వదేశీ దోపిడీ వర్గాలను కూడా విడిచి పెట్టదని గ్రహించారు.అందుకే గాంధీజీ తాను 'హిమాలయ పర్వతమంత తప్పు' చేశానని ప్రకటించి సహాయ నిరాకరణోద్య మాన్ని విరమించారు. ఈ విధంగా ఉద్యమాన్ని ఉపసం హరించడంపై ఆనాటి విప్లవకారులే కాక పలువురు కాంగ్రెస్ నేతలు సైతం గాంధీజీని ప్రశ్నించారు.అప్పటికి జైలు నిర్బం ధంలో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ లేఖ రాస్తూ ఆ ఉద్యమానికి ప్రజల నుంచి అనూహ్యమైన, విస్తృతమైన స్పందన వచ్చిందని...దానిని ఉపసంహరించడంతో తానెంతో నిరాశ చెందానని అన్నారు. దీని పర్యవసానంగా నిరాశ, నిస్పృహల్లో కూరుకు పోయిన యువత, బ్రిటిష్ వారిపై పోరాటాన్ని ముందుకు కొనసాగించే ప్రత్యా మ్నాయ మార్గాలను వెతకనారంభించారు. ఈ నేపథ్యంలో భగత్‌సింగ్, అతని సహచరులు ముందుకు వచ్చి ఒక స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. స్వాతంత్ర్యానంతరం కాలంలో సైతం దానికి ఎంతో ప్రాధాన్య త ఉంది. తన సహచరులతో పాటు భగత్‌సింగ్‌రాజ్ గురు సుఖదే వులను ఉరి తీయండి జరిగిందన్నారు. నేడు దేశంలో ఆకలి దారిద్రం నిరుద్యోగం విలయ తాండవం చేస్తున్నాయి దీనికి ఊతమిచ్చే విధంగా ప్రభుత్వాలు కూడా వ్యవహరిస్తున్నారు. ప్రపంచ దేశాల ఆహార సూచికలో భారత్ 101వ స్థానానికి దిగజారింది అన్నారు నేటి దేశంలో మహిళలకు దళితులకు గిరిజనులకు భద్రత కరువైంది అన్నారు. ఆకలి లేని సమాజం కావాలని పెద్ద ఎత్తున పోరాటానికి నాంది పల కాలని విజ్ఞప్తి చేశారు తిరుపతిలో భగత్ సింగ్ పేరుతో భగత్ సింగ్ చేయుట ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అదేవి ధంగా భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి అనేక మందికి రక్తదానం చేయడం జరుగుతున్నది పేద విద్యార్థులకు భగత్ సింగ్ ఉచిత ట్యూషన్ పేరుతో వందల మందికి విద్యాదానం చేయడం జరుగు తున్నది ఉచిత ట్యూషన్స్ నిర్వహించడం జరుగుతు న్నది. ఆయన కలలు కన్న సమాజం నిర్మాణం కోసం మరో ఉద్య మాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు.ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పెంచలయ్య,ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్, రామకృష్ణ,నాయకులుప్రవీణ్,ఓంరాజ్,తేజ,సుబ్బు, ప్రసాద్, నాగరాజు, మహిళా సంఘం నాయకులు హరిత, విజయ, సిపిఐ నాయకులురామచంద్రయ్య, నాగరాజు,సూరి, యువకు లు, నిరుద్యోగలు, విద్యార్థునీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మీడియాపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

తిరుపతి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏపీయూడబ్ల్యూజే నిరసన

విశాలాంధ్ర - తిరుపతి : పత్రికా స్వేచ్ఛను పరిరక్షించాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో తిరుపతి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్(ఐజేయు) జాతీయకార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ మీడియాపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పాసులను తక్షణం పునరు ద్ధరించాలని డిమా ండ్ చేశారు. కోవిడ్ తో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపా యలు ఆర్థిక సాయం అందించాలన్నారు. 2023 సంవత్సరానికి అక్రి డిటేషన్ కమిటీలో జర్నలిస్ట్ యూనియన్‌లనుభాగస్వామ్యం చేసి నూతన అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్ పాస్ లు తమిళనాడు తరహాలో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే సదుపాయం కల్పించేలా రాష్ట్ర ప్రభు త్వం నిర్ణయం తీసుకో వాలని కోరారు. ధర్నా అనంతరం సబ్ కలెక్టర్ కనక నరసారెడ్డికి వినతిపత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే తిరుపతి జిల్లా కన్వీనర్ నరేంద్ర, కో కన్వీ నర్ కోటేశ్వర బాబు, రాష్ట్ర సమితి సభ్యుడు చంద్ర బాబు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి బాలు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గిరి బాబు, ఏపీ యూడ బ్ల్యూజే చిత్తూరు జిల్లామాజీఅధ్యక్షులుటి.జనార్ధన్, దినేష్, యూనియన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన పై దృష్టి పెట్టండి :జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల పిల్లల, గర్భిణీ స్త్రీల ఆరోగ్య విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని అధికారులు శ్రద్ధ చూపాలని , సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన ధ్యేయంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి వర్చువల్ విధానంలో పాఠశాల విద్య ,మహిళా శిశు సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన, స్పందన అంశాలపై సమీక్ష నిర్వహించగా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్, అధికారులు హాజరయ్యారు. సి ఎస్ సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. 0-5 సంవత్సరాల చిన్నపిల్లల ఆధార్ నమోదు జిల్లాలో 58 శాతం పూర్తి అయిందని, పిల్లల ఆరోగ్యం ప్రధానం ,పిల్లలకు అంగన్ వాడి నుండి సంపూర్ణ పోషణ అందించడానికి ఆధార్ అవసరమని అవగాహనతో సచివాలయ సిబ్బంది వీరి ఆధార్ నమోదు కు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పూర్తిచేయాలని సూచించారు. గర్భిణి స్త్రీల లో పోషకాహార లోపం తగ్గించడానికి అవసరమైన ఐరన్ మాత్రల పంపిణీ సక్రమంగా అందేలా చూడాలని తరచూ పర్యవేక్షణ వుండాలని అన్నారు.బడి పిల్లల్లో పోషకాహార లోపం గుర్తించిన వారికి అదనపు పౌష్టి కాహారం అందించాలని, ఇప్పుడు రాగి జావ అదనంగా అందిస్తున్నామని సక్రమంగా పిల్లలు తీసుకునేలా పర్యవేక్షణ వుండాలని సూచించారు. బడి పిల్లలు బడి మానకుండా చూడాలని చూడాలని సూచించారు. ఎన్నికల కోడ్ వల్ల ఆలస్యమైన అంగన్ వాడి ల్లో ప్రమోషన్స్, ఖాళీల బర్తీ కి నోటిఫికేషన్ వంటివి పూర్తి చేయాలని ఐ సి డి ఎస్ పి డి ని ఆదేశించారు. పాఠశాలల్లో సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ తరచూ జరగాలి, గుర్తించిన లోపాలు , పునరుద్దరణ చేపట్టి పరిష్కరించిన అంశాలు హెచ్ ఎం లు ఎప్పటికప్పుడు యాప్ లో అప్ లోడ్ చేయాలని ఎం. ఈ. ఓ లు పర్యవేక్షణ వుండాలని అన్నారు. స్పందన అందిన అర్జీలు సకాలంలో అర్థవంతంగా పరిష్కరించాలని అన్నారు. ఒక్క అర్జీ కూడా అర్థవంత పరిష్కారం జరగలేదని తిరిగి స్పందనలో ఓపెన్ కారాదని సూచించారు.ఈ సమీక్షలో పాల్గొన్న డి ఎల్ డి ఓ సుశీల దేవి, డి ఇ ఓ శేఖర్, డి ఎం హెచ్ ఓ శ్రీహరి, పిడి ఐ సి డి ఎస్ జయలక్ష్మి, ఎస్. సి . సంక్షేమ సాధికార అధికారి చెన్నయ్య, బి. సి. సంక్షేమ అధికారి భాస్కర్ రెడ్డి, డి సి హెచ్ ఎస్ ప్రబావతమ్మ, జిల్లా ప్రణాళిక అధికారి అశోక్ కుమార్, జి ఎస్ దబ్ల్యు ఎస్ కోఆర్డనేటర్ జగదీష్, ఎస్. బి. కోఆర్డనేటర్ సతీష్, డాక్టర్ హర్షవర్ధన్ అధికారులు పాల్గొన్నారు.

సేవ్ జర్నలిజం డే" విజయవంతం

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలో సేవ్ జర్నలిజం డే నిరసన ప్రదర్శనలో వెంకటగిరి మండల జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేశారు. నగరంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట భారీ నిరసన ప్రదర్శన నిర్వహించి , ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దేశమాత స్వేచ్ఛ కోసం ధైర్యంగా ఉరి కంబాన్ని ముద్దాడిన అమరవీరుడు సర్దార్ భగత్ సింగ్ ఆయన సహచరులైన రాజగురు సుఖదేవ్ ఆత్మబలిదానం చేసిన మార్చి 23న వారి పోరాట స్పూర్తితో సేవ్ జర్నలిజం డే పాటించాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపునివ్వడం జరిగిందన్నారు. పత్రికా రంగ అస్తిత్వాన్ని, మీడియా స్వేచ్ఛను కాపాడుకోవటం కోసం జర్నలిస్టులు ఉద్యమాలు చేపట్టవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ తోపాటు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, లోకల్ కేబుల్ సిటీ కేబుల్, రన్నింగ్ కేబుల్ లాంటి సంస్థలో పనిచేస్తున్న పాత్రికేయులకు అక్రిడేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాత్రికులపై జరుగుతున్న దాడులను అరికట్టి, వృత్తి భద్రత హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసీ ల్దారులు కార్యాలయం డిటి రాంబాబుకు . వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి జిల్లా నాయకులు పాల్గొన్నారు పలువురు జర్నలిస్టులు పాల్గొని సేవ్ జర్నలిజం డే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పరిశుభ్రమైన ఆహారంతో ఆరోగ్యం

ఐసిడిఎస్ ప్రాజెక్టు గూడూరు సీడీపిఓ షేక్.మహబూబీ

విశాలాంధ్ర - గూడూరు : తల్లి దండ్రులు పిల్లలకు పరిశుభ్రమైన ఆహారం అందించేందుకు కృషి చేయాలని గూడూరు ఐసీడీఎస్ సిడిపిఓ షేక్. మెహబూబీ సూచించారు. గూడూరు ఐసీడీఎస్ సెక్టార్ పరిధిలోని చవటపాలెం అంగన్వాడీ కేంద్రంలో గురువారం సిడిపిఓ మెహబూబీ అధ్యక్షతన పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, గర్భవతులు, బాలింతలకు పోషకాహార విలువల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పరిశుభ్రమైన ఆహారపు అలవాట్లతో పరిపుష్టిక శక్తి పిల్లలకు లభిస్తుందన్నారు. ప్రొటీన్లు, విటమిన్లు, కార్బోహైడ్రేట్ కలిగిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్నట్లు తెలిపారు. అలాంటి ఆహారాన్నే ఇళ్లల్లో పిల్లకు అందించేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని కోరారు. పీచు పదార్థం కలిగిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటే పిల్లల ఎదుగుదల బాగుంటుందన్నారు. పోషన్ పక్వాడ, పోషన్ అభియాన్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయన్నారు. మార్చి 20 వ తేది నుంచి ఏప్రిల్ 3వ తేది వరకు పోషన్ పక్వాడ - 2023 కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ ఎల్. స్వరూపారాణీ, అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణవేణి, యశోద, వాణి, ఏఎన్ఎం స్వరూప, అశా వర్కర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

విప్లవ వీరుల త్యాగాలను స్మరించుకుందాం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: బ్రిటీషు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి... సమసమాజం కోసం ఉరికంబం ఎక్కిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ త్యాగాలను స్మరించుకుందామని పీడీఎస్ యూ నేత జాకీర్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుగంగ కాలనీలో గల ఎస్సీ బాలికల వసతి గృహంలో గురువారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 92వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి త్యాగం కొని యాడారు. వీరి అమం`త్వాన్ని, పోరాట స్ఫూర్తిని నేటి యువత , విద్యార్థులు ఆదర్శంగా తీసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ పట్టణ నాయకులుభాను, బాలాజీ, కిట్టు, ప్రశాంత్, రోజా తదితరులు పాల్గొన్నారు.

మల్లిగుంటలో తాగునీటి సమస్య

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం తాటిపర్తి పంచాయతీ మల్లిగుంటలో తాగునీటి కోసం జనం అల్లాడు తున్నారు. ఈ గ్రామంలో ఉన్న విద్యుత్ మోటారు పది రోజుల కిందట మరమ్మ తుకు గురైంది. ఈ విద్యుత్ మోటారుకు మరమ్మతులు చేసి తాగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు పలు పర్యాయాలు అధికారులకు మొర పెట్టుకున్నారు. అయినా వారు ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఫలితంగా ఈ గ్రామంలో తాగునీటి సమస్య అధికమైంది. ఈ సమ స్యను గుర్తించిన ఓ ట్రస్టు వారు ట్యాంకర్ల ద్వారా ఉచితంగా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. అధి కారులు ఇకనైనా స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని మల్లిగుంట వాసులు కోరుతున్నారు.

ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలి : బికెఎంయు

విశాలాంధ్ర - రేణిగుంట : ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు జె. తులసి రాజన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బి.కె.ఎం.యు. కార్యాల యంలో గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో జె. తులసి రాజన్ పై విధంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని పంచాయతీల్లో వ్యవసాయ కూలీలకు పని కల్పించాలని, జాబ్ కార్డు ఇవ్వాలని కనీస వేతనం 500 రూపాయలు ఇవ్వాలని తెలిపారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం పని ప్రదేశాల్లో బిడ్డలను తీసుకువచ్చిన తల్లులకి బిడ్డలను చూసుకునే ఆయాను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పని ప్రదేశాల్లో తాగునీరు , నీడ, అధిక ఉష్ణోగ్రత కారణంగా వడదెబ్బకు గురి కాకుండా మజ్జిగ ప్యాకెట్లు కూడా పని ప్రదేశాలలో పెట్టాలన్నారు. పని ప్రదేశం ఒక కిలోమీటర్ దూరం ఉంటే ఆటోకు బాడుగ ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

సంస్కృతి సమ్మేళనం ఆధ్వర్యంలో నాట్య ప్రదర్శనలు

విశాలాంధ్ర - గూడూరు : ఉగాది పండుగను పురస్కరించుకుని గూడూరు సంస్కృతి సమ్మేళనం, పోన్నలూరు వీర రాఘవ రెడ్డి నృత్య పాఠశాల వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు నృత్య, నాటక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ నెల 25, 26 తేదీలలో గూడూరు పట్టణంలోని హెచ్ డీ ఎరీనా ఇండోర్ స్టేడియంలో అంతర్ జిల్లాల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు స్టేడియం నిర్వాహకులు హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం గూడూరు పట్టణం తాళమ్మ దేవాలయం సమీపంలో ఉన్న హెచ్డీ ఎరీనా ఇండోర్ స్టేడియంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్డీ ఎరీనా ఇండోర్ స్టేడియం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాన్ మెడలిస్ట్, 45 ప్లస్ రెండు విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు షీల్డులతోపాటు నగదు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు నాగేంద్ర రెడ్డి, రవి మాట్లాడుతూ నెల్లూరు, తిరుపతి జిల్లాల క్రీడాకారులు పాల్గొని క్రీడాపోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైజీఎస్బీఏ అధ్యక్షులు షేక్. జమాలుల్లా, కోదండపాణి, నాగేంద్ర రెడి, రవి, సురేష్, మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

జాతీయ రహదారుల పనులను వేగవంతం చేయండి: జిల్లా జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లా అభివృద్ధికి తోడ్పడే జాతీయ రహదారుల పనులను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు ఎన్ హెచ్ 71 పీలేరు- కాలూరు రోడ్డు పను లకు సంబంధించి జాయింట్ కలెక్టర్ సంబంధింత అధి కారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో రొంపిచర్ల మండలం బొంబాయి గారిపల్లి, బండ కింద పల్లి, పెద్దగొట్టుగల్లు, సదుం మండలం ఊటుపల్లి లలో పెండింగ్ రోడ్డు పను లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులను పూర్తి చేసేందుకుతహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రతి రోడ్డు పనికి గల కారణాలను క్షుణ్ణం గా సమీక్షించారు. ఈ సమావేశంలో చిత్తూరు ఆర్డీఓ రేణుక,కలెక్టరేట్ జి, ఈ సెక్షన్ ల సూపరిం డెంట్లు వెంకటేశ్వర్లు, మురళి,పులిచెర్ల తహసిల్దారు అమ ర్నాథ్, సంబంధిత అధికారులు పాల్గొ న్నారు.

జర్నలిస్టుల రక్షణకు ప్రభుత్వాలు చట్టాలు చేయాలి

విశాలాంధ్ర -చిత్తూరు : దేశంలో రోజురోజుకీ జర్నలిస్టులపై పెరుగుతున్న దాడులను నివారించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఏపీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ లోకనాథ్, చిత్తూరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ అన్నారు. సేవ్ జర్నలిజం డే ను పురస్కరించుకొని గురువారం చిత్తూరులోని కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టి జర్నలిస్టుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. కార్పొరేట్ కబంధ హస్తాల్లో ఉన్న పత్రిక స్వేచ్ఛను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని స్పష్టం చేశారు. అక్రిడేషన్ల మంజూరు లో వివక్ష చూపడం, రైల్వే పాసులను పునరుద్ధించడంలో పాలకులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. భవిష్యత్తులో పరిస్థితి ఇలాగే కొనసాగితే ఉద్యమాన్ని తీవ్రతరం చేయక తప్పదని హెచ్చరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, అక్రిడేషన్ల మంజూరులో ఉన్న లోటు పాట్లను చర్చించడం జరిగింది. దీనిపై జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు మురళీకృష్ణ, చిత్తూరు ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ అభి, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు ప్రదీప్, శివ, పాత్రికేయులు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే సీఎం జగనన్న లక్ష్యం

-రూ.2కోట్ల 39 లక్షల 38, 000లు నిధులు మంజూరు
-ఎంపీపీ లతబాలాజీ

విశాలాంధ్ర -కార్వేటినగరం: మహిళల అభివృద్దే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి లక్ష్యమని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం స్థానిక ధర్మరాజులు స్వామి ఆలయ ఆవరణంలో వైఎస్సార్ వైఎస్సార్ పథకాన్ని ఏపీఎం విజయకుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నింటినీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి విడత వారిగా 98 శాతం నెరవేర్చారని,అందులో భాగంగా మూడో విడత వైఎస్సార్ ఆసరా పథకాన్ని 25వ తేదీ శనివారం లాంచనంగా ప్రారంభించ నున్నారని గుర్తు చేశారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే ఆ కుటుంబాలు, అన్ని విధాల ముందంజలో ఉంటుందని అన్ని పథకాలను మహిళ ఖాతాల్లో జమ చేస్తూ మహిళా అభివృద్ధికి కృషి చేస్తున్న జగనన్న వెంటే అక్కచెల్లెమ్మలు నడవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గం అభివృద్ధికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అంతే అవసరమని గుర్తు చేశారు. అనంతరం మండల కన్వీనర్ ధనంజయవర్మ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్రెడ్డి అందిస్తున్న మూడో విడత వైఎస్సార్ అసరా తో ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం ఇండియన్ బ్యాంకు మేనేజర్ మనోజ్ మట్లాడుతూ వైఎస్సార్ ఆసరా పవథకం ద్వారా మండలంలోని 946 మహిళా సంఘాలకు రూ 9కోట్ల 40 లక్షల 33 వేలు మంజూరు అయ్యిందన్నారు. ఇందులో భాగంగా మేజర్ పంచాయతిలో కార్వేటినగరానికి 239 గ్రూపులకు రూ. రెండు కోట్ల 40 లక్షలను మంజూరైయిందన్నారు. లబ్ధిదారులు ఈ నెల 27వ తేదీ నుంచి బ్యాంకులో డ్రా చేసుకోవచ్చని తెలిపారు. ఈ క్రమంలోభాగంగా కేక్ కట్ చేశారు. అదే విధంగా జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గోపి, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, ఎంపీడీవో మోహన మురళీ, ఎంపీటీసీ లక్ష్మమ్మ, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షురాలు మోహనకుమారి, మండల సోషల్మీడియ కన్వీనర్ రఫీ, వెంకటేష్, మహిళలు, వెలుగు సీసీలు పలువురు పాల్గొన్నారు.

పాలకల పంచాయతీకి వేలం ద్వారా 5, 96,000 రూపాయలు ఆదాయం

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం పొలకల పంచాయతీ కి వనరులు వచ్చే వారపు, సంత, బస్టాండు, షాపింగ్ గదులు గురువారం నిర్వహించిన వేలం ద్వారా 5,96,000 రూపాయలు ఆదాయం వచ్చినట్లు పంచాయతీ డి డి ఓ కుసుమకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శరన్ తేజ, ఉప సర్పంచ్ సురేందర్ నాయుడు, టేరిన్ రెడ్డి,సచివాలయ కన్వీనర్లు సురేంద్ర రెడ్డి, భాస్కర రావు, మహిళా పోలీసులు శ్వేత, వాణి, మరియు వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిందేపల్లె వాసులకు న్యాయం చేయండి

- బీజేపీ నేత కోలా ఆనంద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి రూరల్: ఏర్పేడు మండలం చిందేపల్లె వాసులకు న్యాయం చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ డిమాండు చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ (ఈసీఎల్) పరిశ్రమ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ... తరతరాలుగా ఉన్న చిందేపల్లె దారిని మూసివేయడం దారుణమన్నారు. సుమారు రెండు దశాబ్దాలు కిందటే ఈ రహదారి రోడ్లు, భవనాల శాఖ పరిధిలోకి ప్రభుత్వం తెచ్చిందన్నారు. రోడ్లు, భవనాల శాఖ పరిధిలో ఉన్న రహదారిని ఈసీఎల్ పరిశ్రమకు ఎలా దారాదత్తం చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ రహదారిని ఈసీఎల్ పరిశ్రమకు స్వాధీనం చేయడంలో బీజేపీ అగ్రనేత అమిత్ షా హస్తం ఉందని కొందరు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. కొంతమంది ఉద్దేశ్య పూర్వకంగా తమ పార్టీ నేతలపై దుష్ప్రచారం చేస్తున్నారని కోలా ఆనంద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుష్ప్రచారం ఇకనైనా ఆపాలని ఆయన కోరారు. చిందేపల్లె వాసులకు ఈ రహదారి వదిలే వరకు బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. కొంతమంది అధికారులు ఈసీఎల్ పరిశ్రమ నిర్వాహకులతో కుమ్మక్కై ఈ రహదారిని మూయించారని ఆయన ఆరోపించారు. ఈ రహదారి మూసి వేయడం వలన చిందేపల్లె వాసులు సుమారు ఆరు కిలోమీటర్ల దూరం తిరిగి పోవాల్సి వస్తోందన్నారు. ఇపుడు ఏర్పాటు చేసిన దారిలో వరవ కాలువ కూడా ఉందన్నారు. వర్షాకాలంలో ఈ దారిలో వెళ్లడం కష్టమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తీసుకున్న నిర్ణయాన్ని జిల్లా అధికారులు ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండు చేశారు. లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, పట్టణ యువమోర్చా అధ్యక్షుడు భరత్ కుమార్ నాయుడు, హరీష్, చందు రాయల్,కోనేటి అయ్యప్ప, కొండేటి గోపాల్, యువ మోర్చా సభ్యులు రవి, ఢిల్లీ, సాయి, అబ్దుల్లా, నరేష్, చిందేపల్లె గ్రామస్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల రక్షణకు ప్రభుత్వాలు చట్టాలు చేయాలి

విశాలాంధ్ర - చిత్తూరు : దేశంలో రోజురోజుకీ జర్నలిస్టులపై పెరుగుతున్న దాడులను నివారించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త చట్టాలు చేయాల్సిన అవసరం తప్పనిసరి అని ఏపీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ లోకనాథ్, చిత్తూరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ అన్నారు. సేవ్ జర్నలిజం డే ను పురస్కరించుకొని గురువారం చిత్తూరులోని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేయడం జరిగింది. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టి జర్నలిస్టుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. కార్పొరేట్ కబంధ హస్తాల్లో ఉన్న పత్రిక స్వేచ్ఛను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని స్పష్టం చేశారు. అక్రిడేషన్ల మంజూరు లో వివక్ష చూపడం, రైల్వే పాసులను పునరుద్ధించడంలో పాలకులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు.భవిష్యత్తులో పరిస్థితి ఇలాగే కొనసాగితే ఉద్యమాన్ని తీవ్రతరం చేయక తప్పదని హెచ్చరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, అక్రిడేషన్ల మంజూరులో ఉన్న లోటుపాట్లను చర్చించడం జరిగింది. దీనిపై జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు మురళీకృష్ణ, చిత్తూరు ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ షకీల్ అభి, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు ప్రదీప్, శివ, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం వితరణ

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని రాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలోనే వృద్ధులకు కార్వేటి నగరం వాసి ఈ మునస్వామి రెడ్డి వర్ధంతి సందర్భంగా గురువారం కుమారుడు శశిధర్ రెడ్డి, కుమార్తె ఉమా, కోటలు కవిత ల ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం వితరణ చేశారు. అలాగే స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులను తల్లిదండ్రులతో సమానంగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రకాష్, వృద్ధులు పాల్గొన్నారు.

తిరుచివాహనంపై ఊరేగిన వేణుగోపాలుడు

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధి రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారు. బుధవారం ఉగాది ఉత్సవాల్లో భాగంగా తిరుచి వాహనంపై గ్రామ వీధుల్లో ఊరేగారు. ఈ సందర్భంగా వేకువ జామున అర్చకులు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు అభిషేకాలు నిర్వహించి స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. 9.30 నుంచి 10.30 గంటల నడుమ స్వామివారి ఉత్సవ మూర్తులకు వేద పండితులు వేదం మంత్రాల నడుమ స్నపన తిరుమంజనం చేపట్టారు. అనంతరం 4 గంటలకు వేదపడింతులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. సాయంత్రం 5.30 నుంచి 7.30 గంటల మధ్య ఉభయ దేవేరులతో పాటు శ్రీ వేణుగోపాలస్వామి వారిని పట్టు వస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి తురుచివాహనంపై ప్రతిష్టించి గ్రామ వీధుల్లో మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి 8.30 ఏకాంత సేవ నిర్వహించి స్వామివారిని పవళింప జేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఏకాంబరం. ఆలయ అధికారి సురేష్ కుమార్, అర్చకులు గోపాలాచారి, కిరణ్ భట్టాచార్యులు, టీటీడీ సిబ్బంది. పలువురు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి

పలమనేరు - విశాలాంధ్ర: జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ఏపీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కేంద్ర జర్నలిస్టు ప్రతినిధుల ఆదేశాల మేరకు గురువారం ఉదయం రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద విలేకరులు నిరసన చేసి తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆర్డీవో శివయ్యకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో విలేకరులతో మాట్లాడుతూ... విలేకరులకు అందవలసిన బెనిఫిట్స్ కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యాం కుమార్,లోకనాథం, ఆదిశేషయ్య, దేవా, మాధవ, శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

జగనన్న స్వచ్ఛ సంకల్పానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

విశాలాంధ్ర - కార్వేటిననగరం: జగనన్న స్వచ్ఛ సంకల్పానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ లతబాలాజీ పిలుపునిచ్చారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో స్వచ్ఛ సంకల్పంపై కార్యద ర్శులలకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న స్వచ్ఛ సంకల్పంలో బాగంగా తడి పొడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డులకు తరలించి కంపోస్టు తయారు చేసి స్థానిక రైతు లకు పంపిణీ చేయాలన్నారు. ప్రతి రైతు రసాయన ఎరువులకు స్వస్తి చెప్పి సేంద్రియ ఎరువుల వాడకంపై మొగ్గు చూపాలని సూచిం చారు. పంచాయతీ కార్యదర్శులు తడి పొడి చెత్త సేకరణపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, అలాగే కంపోస్టు ఎరువులు వాడకం వల్ల కలిగే లాభాలకు రైతులకు విధిగా వివరించాలన్నారు. అనంతరం సర్పంచ్ ధనంజయవర్మ మాట్లాడుతూ కార్వేటినగరం పట్టణ ప్రజలు తడి పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని, అదే విధంగా ప్లాస్టిక్ నివారణకు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మోహన మురళీ, ఈవో పిఎస్ మణి,ఈవోపీఆర్ లక్ష్మిపతి నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు పూతలపణం తవణంపల్లి నింద్ర మండలాలకు చెందిన సర్పంచ్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : యువత అంతా భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలని సిపిఐ నాయకులు కోరారు. భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి భారత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన భారతరత్నాలు సర్దార్ భగత్ సింగ్ అని కొనియాడారు. భగత్ సింగ్ భారతదేశానికి గర్వించదగ్గ మహనీయుడని, 76 ఏళ్ళు స్వతంత్రంలో ఎందరో మహానుభావులు రాజ్ గురు, సుఖదేవ్, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయులు దేశానికి ప్రాణాలు అర్పించి స్వాతంత్రాన్ని తీసుకురావడం జరిగిందని సిపిఐ నాయకులు ఎం.శివకుమార్, ఆర్సీ.నివాసులు యువకులకు గుర్తు చేశారు. యువకులు ఇప్పటికైనా స్పందించి దేశాన్ని కాపాడుకోకపోతే మనకు భవిష్యత్తు ఉండదని విమర్శించారు. యువత అంతా ఆదర్శ ప్రాయంగా భగత్ సింగ్ అర్గజాడల్లో నడవాలని వారు పిలుపునిచ్చారు. ఇప్పుడు ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం మన దేశ సంపద అంతా పెద్దపెద్ద కార్పొరేట్ శక్తులకు అప్పచెబుతున్నారని ఆవేదన చెందారు.

వినాయక స్వామి దేవస్థానం నందు సెల్ ఫోన్, కెమెరాలు వేలము ద్వారా 28, 53, 000 ఆదాయం

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు గురువారం నిర్వహించిన సెల్ ఫోన్లు, కెమెరాలు ఒక్క సంవత్సరం భద్రపరచు లైసెన్స్ హక్కును బహిరంగ వేలం సేల్ టెండర్లు, ఆన్లైన్ టెండర్లు నిర్వహించడం ద్వారా 28,53,000 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకటేశు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవీంద్రబాబు మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో దరఖాస్తు ఆహ్వానం

విశాలాంధ్ర - తిరుపతి : బైరెడ్డిపలి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కమ్మనపల్లి పాఠశాలలో ఆరో తరగతిలో 40 సీట్లు ఇంటర్మీడియట్లో40సీట్లు. తరగతుల్లో ప్రవేశాలకు మరియు 7.8 తరగతులలో.మిగిలిపోయిన సీట్ల భర్తీకిగాను దరఖాస్తులు స్వీకరి స్తున్నట్లు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ రోహిణి గురువారం తెలిపారు. 2023-24 విద్య సంవత్సరానికి గాను పాఠశాలలో 80 సీట్లు అందుబాటులో ఉన్నాయని కావున మండలంలోని విద్యార్థుల తల్లిదండ్రులు సువర్ణ అవకాశంగా సద్వినియోగం చేసుకొని ఈనెల 27 నుండి ఏప్రిల్ 20వ తేదీ లోపు ఏపికేజిబి వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పేద ఎస్సీ,, ఎస్టీ బీసీ మైనార్టీ బాలికలు మాత్రమే అడ్మిషన్లకు అర్హులని తెలిపారు.ఎంపికైన విద్యార్థులు ఫోన్ ద్వారా సమాచారం అందుతుందని సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో చూసుకోవచ్చని తెలిపారు. సందేహాలకు 9494383617. 9441214607 6301084843 ఫోన్ నెంబర్లకు కాల్ చేయాలని సూచించారు.

విద్యుత్ షాక్ తో బాలుడు మృతి

విశాలాంధ్ర - పెద్దపంజాణి : విద్యుత్ షాక్ తగిలి విక్రం 16 అనే బాలుడు మృతి చెందిన సంఘటన బుధవారం బసవరాజు కండ్రిగ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గంగవరం మండలం గండ్రాజు పల్లి పంచాయతీ జంగాలపల్లి కి చెందిన షణ్ముగం కు సుమారు 20 ఏళ్ల క్రితం బసవరాజు కండ్రిగ కు చెందిన అరుణ తో పెళ్లయింది. అరుణ దంపతులకు ఒక కుమార్తె ఒక కుమారుడు . సుమారు రెండు సంవత్సరాల క్రితం అరుణ భర్త షణ్ముగం అనారోగ్యంతో మృతి చెందగా అరుణ తన కుమార్తెకు పెళ్లి జరిపించి ఏడాది క్రితం తన కుమారుడు విక్రంతో బసవరాజు కండ్రిగలోని పుట్టింటికి వచ్చి కూలీ పనులు చేసుకుంటూ ఇక్కడే నివసించేవారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉగాది పండుగ కావడంతో వేప పూత కోసుకు రమ్మని కుటుంబ సభ్యులు విక్రమ్ కు చెప్పడంతో విక్రమ్ వేప పూత కోసం సమీపంలోని వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లాడు. ఎంతసేపటికి విక్రం రాకపోవడంతో అరుణ కొడుకు కొరకు వెతక సాగింది. సమీపంలోని పంజాని సత్రం వేణుగోపాల్ నాయుడు కు చెందిన వ్యవసాయ పొలంలో ఉన్న వేప చెట్టు కింద విక్రం వేపచెట్టు పై ఉన్న 11 కెవి విద్యుత్ తీగలు తగిలి షాక్ కు గురై కిందపడి మృతి చెందినట్లు గుర్తించి బిగ్గరగా కేకలు వేసింది. విషయం గుర్తించిన స్థానికులు, బంధువులు సంఘటనా స్థలాన్ని చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పెద్దపంజాణి పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకొని శవ పరీక్ష నిమిత్తం విక్రమ్ మృతదేహాన్ని పలమనేరు ప్రభుత్వాసుపత్రికి తరలించి మృతుడి తల్లి అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మాదకద్రవ్యాల వినియోగం అనర్థాలకు మూలం

- డిఆర్ఓ రాజశేఖర్

విశాలాంధ్ర -చిత్తూరు: మాదకద్రవ్యాల వినియోగం అనర్థాలు మూలమని మాదకద్రవ్యాలు వాడడం వల్ల కలిగే నష్టాల పై యువతకు పూర్తి అవగాహన కలిగించాలని డి ఆర్ ఓ. యన్.రాజశేఖర్ చెప్పారు.గురువారం చిత్తూరు డి ఆర్ ఓ సమావేశం హాల్ నందు జిల్లా విభిన్న ప్రతిభావంతుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వై.శ్రీనివాస్, జిల్లా ప్రోహిభిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి దయసాగర్,స్త్రీ శిశుసంక్షేమశాఖ పిడి నాగశైలజలతో కలిసి మాద కద్రవ్యాలు నివారణ పై మాస్టర్ ట్రెంర్సా ద్వారా విద్య, వైద్య, స్త్రీ శిశు సంక్షేమ, ఎక్సైజ్ శాలదికారులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్ర వ్యాలు మత్తు పదార్థాలు బారిన యువత పడకుండా సంబంధితశాఖ అధికారుల సమన్వ యంతో పనిచే యాలని ఆదేశించారు. మాదకద్ర వ్యాలు, మత్తు పదార్థాలు వాడడం వల్ల కలిగే అనర్థాలకు సంబంధించి ముఖ్యమైన కూడలి ప్రాంతాల లోను, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశములో జిల్లా విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వై.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లా లో మాదకద్రవ్యాల నివారణకు సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందన్నారు. ఇందు లో విద్య ,వైద్య,స్త్రీ శిశు సంక్షేమ, ఎక్సైజ్ శాఖ, మరియు స్వచ్ఛంద సంస్థలతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 15 సంవత్సరములు పైబడిన యువత ఎక్కువ మంది మాదకద్రవ్యాల కు అలవాటు పడుతున్నారని, అలాంటి వారిని గుర్తించి వారికి మాదిగ ద్రవ్యాలు వాడకం వల్ల కలిగే నష్టాలు, మాదకద్రవ్యాలు అమ్మకం, కొనడం కూడా నేరమేని తెలియజేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మాదకద్రవ్యాలకు బాని సైన వారి జీవితాలను కాపాడదానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి నందు, తిరుపతి పట్టణంలోని రుయా ఆసుపత్రి వ్యక్తిగత,కుటుంబ సభ్యులకు ఉచితంగా కౌన్సిలింగ్ కేం ద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ఎక్సైజ్, విద్య,వైద్య,స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధు లు మాదకద్రవ్యాలు వల్ల కలిగే అనర్థాలు,నష్టలపై వివరించారు.ఈ సమావే శంలో ఎక్సైజ్,విద్య,వైద్య,స్త్రీ శిశు సంక్షేమ శాఖ ల.అధికారులు, యన్ జి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో టిడిపి సంబరాలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచర్ల మండలం కొత్తపేటలో గురు వారం టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి పంచమర్తి అనురాధ గెలుపొందడంతో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు .స్వీట్లు పంచు కోని టపా కాయలు పేల్చారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సమర్థ న్యాయకత్వానికి ఈ ఎన్నికే గెలుపుకు నిదర్శ మని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ మునికృష్ణమనాయుడు, సింధు రవి,గోపి నాయుడు, దేవేంద్ర ,సుబ్రహ్మణ్యం నాయుడు, శంకర్ ,రామ్మూర్తి నాయుడు ,తేజ నాయుడు ,మధు నాయుడు, ప్రమోద్ నాయుడు, దేవేంద్ర , సుబ్రమణ్యం ,తరుణ్, లోకేష్, పవన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గృహ సారధులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ప్రజలోకి తీసుకెళ్లాలని రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్ అన్నారు. పులిచెర్ల మండలం మతుకువారిపల్లె, వెంకట దాసరి పల్లె ,కల్లూరు, దేవళంపేట, ఎర్ర పాపి రెడ్డి గారి పల్లె,దిగుపోకలవారిపల్లె, పులిచెర్ల సచివాలయాల్లో గురువారం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ప్రభుత్వ పథకాల అమలపై అవగాహన కల్పించారు. వైసిపి పాలనలోనే అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, మంత్రి పిఏ ముని తుకారం, సచివాలయ కన్వీనర్వత్ మురవత్ భాష, సర్పంచులు గిరిధర్ రెడ్డి, ఎస్ ఏ షూకూర్, లక్ష్మీ దామోదర్, పోకల ఉమాదేవి గంగయ్య, ఉష నరసింహులు, రాణి ప్రభాకర్,ఎంపీటీసీలు ఉషారాణి, పోకల చంద్ర, రెడ్డి అహ్మద్, మంజుల మున స్వామి, వైసిపి నాయకులు నాదముని రెడ్డి, హేమ చంద్రారెడ్డి, గోవిందరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

108లో ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అరబిందో ఎమర్జెన్సీ 108 సర్వీసులో పైలెట్, ఈఎంటీ ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆ సంస్థ యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. హెవీ లేదా బ్యాడ్జ్ లైసెన్స్ కలిగి పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు పైలెట్ పోస్టులకు, ఈఎంటీ పోస్టులకు బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్సీ ఎంఎల్టీ, బీఫార్మశీ చేసిన వారు దర ఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తిరుపతి జిల్లాలోని వాకాడు, చిల్లకూరు, గూడూరు, నాయుడుపేట, పెళ్లకూరు, బీఎన్ కండ్రిగ, కేవీబీపురం, రామ్ భగీచ (తిరుమల), మోకాళ్ళ మెట్టు(తిరుమల), తొట్టంబేడు, వరదయ్యపాళెం, గూడూరు, తడ, సూళ్లూరుపేట, వెంకటగిరి, బాలాయపల్లి, చిట్టమూరు మండలాల్లో పనిచే సేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 31వ తేదీ లోపు అరబిందో సంస్థల ప్రధాన మెయిల్ ఐడిలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు పంపాల్సిన అభ్యర్థులు 'హెచ్ఆర్ డిపార్ట్మెంట్, అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్, ఇజ్జత్ నగర్, ఖనమెట్, హైటెక్స్ రోడ్, శేర్లింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500032, ఫోన్-040 22888888, మెయిల్ ఐడి -ప్రతీఘ్ఖబతీశీఎఱఅసశీవఎం.ఌశీఎ చిరునామాకు దరఖాస్తులు పంపాలని సూచించారు.

ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి



పలమనేరు - విశాలాంధ్ర: స్థానిక బిజెపి కార్యాలయం నందు పట్టణ అధ్యక్షుడు అబ్బూరి తాతయ్య ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సేవ్ జర్నలిజం దేని అంటే మార్చి 23 తేదీ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు బహుముఖ యోధుడు అమరవీరుడు భగత్ సింగ్ రాజా గురు సుఖదేవ్ 1931 సంవత్సరంలో వీరి ముగ్గురిని ఉరి తీయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి తాతయ్య, అబ్బూరి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసి చైర్మన్ సంధ్య ఎంపిక

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:- బుచ్చినాయుడు కండ్రిగ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఉగ్గుమూడి సంధ్య ను వరించింది. మూడు మండలాలకు సంబంధించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వరదయ్యపాలెం, కే వి బి పురం,బుచ్చినాయుడు కండ్రిగ మండ లాల వ్యవసాయ రైతులకు అభివృద్ధి కొరకు మార్కెట్ చైర్మన్ ఎంపిక ప్రక్రియ ఎట్టకేలకు ఆలస్యంగా జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆశీస్సులతో పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ఆదేశాలతో మాల (ఎస్సీ) ఉగ్గుమూడు సంధ్య ను ఎంపిక చేసినట్లు ఉత్తర్వులు అందాయి. త్వరలో ప్రమాణ స్వీకారానికి సలహాలు సిద్ధం చేసుకుంటున్నారు. గురువారం ఉగ్గుమూడి సంధ్య మాట్లాడుతూ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అండదండలతో , వ్యవసాయం కొనసాగిస్తున్న రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చేరువేయడంలో ముందు వరుసలో ఉంటానని ఆమె సంతోషం వ్యక్తం చేశారు మండల నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు కలిగి ఉంటామని తెలిపారు.

నెల్లూరు డిఎంఅండ్ హెచ్ఓను సన్మానించిన వైసిపి నేతలు

విశాలాంధ్ర- నాయుడుపేట : నెల్లూరుజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. పెంచలయ్య ను స్థానిక వైసీపీ నాయకులు ఘనంగా సన్మానిం చారు. గురువారం వారు నాయుడుపేటలో డాక్టర్ పెంచలయ్య నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు ఆయనకు సెలవాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.అనంతరం ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తిరుపతి పార్లమె ంటు జిల్లాకార్యదర్శి పాదర్తి హరినాథ్ రెడ్డి, ఓజిలి మండల జెసిఎస్ కన్వీనర్ షేక్ ఖాదర్ భాష, మాజీ ఏఎంసి డైరెక్టర్ ఎన్.చంద్రశేఖర్ రెడ్డి లు ఉన్నారు.

పోలీస్టేషన్‌కు చేరిన 10వ తరగతి ప్రశ్న పత్రాలు

విశాలాంధ్ర - బుచ్చినా యుడు కండ్రిగ :- మం డలంలోని ప్రభుత్వ పాఠ శాలలో పదోత రగతి విద్యన భ్యసిస్తున్న విద్యార్థులకు ఏప్రిల్ 3వ తేదీ నుండి జరగనున్న పదవత రగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి ప్రశ్నా పత్రాలు గురువారం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ లో చీఫ్ సూపరి ంటెం డెంట్‌లు ఆవుల ముని సుబ్రమణ్యం, దయా కర్‌లు, డిపార్మెంట్ ఆఫీసర్‌లు వెంకట రమణ, శ్రీనివాసులు భద్రప రిచారు .మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "ఎ"కేంద్రం మరియు "బి" కేంద్రాలలో పరీ క్షలు జరగనున్నాయి."ఎ"కేంద్రంలో 201 మంది విద్యార్థులు.."బి" కేం ద్రంలో 193 మంది విద్యార్థులు పరీక్షలు రాయను న్నారు.మొత్తం 394 మంది విద్యార్థులు రెండు కేంద్రాలలో ఈ ఏడాది పరీక్షలు రాస్తున్నారు. పరీక్షలు నిర్వహించే అధికారులు కట్టిచెట్టమైన ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

పోలీసమ్మకు వెండి శఠగోపం

విశాలాంధ్ర - నాయుడు పేట. : శోభకృత్ నామ ఉగాది పర్వదినం సందర్భంగా బుధవారం నాయుడుపేట మున్సిపాలిటీ లోని జువ్వల పాలెం గ్రామంలో వెలసిన ఉన్న గ్రామదేవత పోలీసమ్మ ఆలయానికి వైసిపి నేత,ఎన్డీసీసీబీ మాజీ డైరెక్టర్ కలికి మాధవ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారికి వెండి శఠ గోపం విరాళంగా అందజేశారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మల్లెల మునిరాజా,మాజీ ఏఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు కలికి మాధవ రెడ్డికి శాలువాలు కప్పి,పూలమాలు వేసి ఘనంగా సన్మానించారు.

భగత్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలి

- ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇలపా నాగేంద్రబాబు

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సూళ్లూరు పేట కార్యాలయంలో గురువారం ఉదయం భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించారు అనంతరం నాగేంద్రబాబు మాట్లాడుతూ విప్లవ వీరుడు, ఆదర్శమూర్తి భగత్ సింగ్ ప్రాణత్యాగం చేసి నేటికీ 92 సంవత్సరాలు అవుతుంది. అతి చిన్న వయసులోనే స్వతంత్ర సంగ్రామం పై చెరగని తన ముద్ర వేసి ,బ్రిటిష్ ముష్కరుల గుండెల్లో దడ పుట్టించి, యువతకు వేగుచుక్కల నిరంతరం స్ఫూర్తి ఇస్తున్న భగత్ సింగ్ చిరస్మరణీయుడు. ధైర్యానికి, సాహసానికి, త్యాగనిరతికి భగత్ సింగ్ నిలువెత్తు నిదర్శనమ న్నారు. ఈ క్రింది డిమాండ్లను తక్షణమే అమలు అయ్యేల చేయాలనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు. 1. భగత్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలి 2. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ ను తీసుకు రావాలి. 3. భగత్ సింగ్ జయంతిని వర్ధంతిని ప్రభుత్వమే అధికా రికంగా జరిపించాలి. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి తేరే సూర్యా, ఏఐవైఎఫ్ వినోద్, సి హెచ్ బాలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పేద బ్రాహ్మణ కుటుంబానికి ఆర్థికచేయూత

విశాలాంధ్ర -కోట: కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాళెం గ్రామంలో అర్చకత్వంతో జీవనం సాగిస్తూ ప్రమాదవశాత్తు తుంటి ఎముక ఆపరేషన్ జరిగి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న కోన సాయిబాబు స్వామికి శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం, ఫలసరుకులు, కూరగాయలు కలపి 14 వేల రూపాయలు విశ్రాంత ఉపాధ్యాయులు నారాయణరావు,సూరంరాజు నాగరాజులు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు మాట్లాడుతూ తుంటి ఎముక ఆపరేషన్ జరగడంతో ఆర్థిక వెసులుబాటు లేని కోన సాయిబాబు స్వామి అనే పేద బ్రాహ్మణ కుటుంబానికి ప్రవాస భారతీయులు మధు కిరణ్ రెడ్డి,శేషాద్రి శర్మ,నారాయణ రావు,సాయి కళ్యాణ్ చక్రవర్తి, నాగరాజు,నందకిషోర్ శర్మల సహకారంతో ఈ సాయాన్ని అందజేసినట్టు తెలియజేశారు. ఈకార్యక్రమంలో అరసి నరేష్ శర్మ,సుశాంతి,రాజా, మీనాక్షి,పవన్,వెంకటేశ్వర్లు, చలపతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయం కోసం పోరాడుదాం

యువతరం పోరాటాలకు సిద్ధం కండి

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి నగర కేంద్రమైన భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు అమరులైన రోజు.మన దేశాన్ని,రాజ్యాంగాన్ని మతోన్మాద శక్తుల దాడుల నుండి పరిరక్షించుకుని సమైక్య ఆధునిక భారతాన్ని నిర్మించుకోవడానికి మనమంతా కలిసికట్టుగా కదలాలని ఈ సందర్భంగా ప్రతిన పూనుదాం.ఈ దిశగా మనం సాగిస్తున్న పోరాటాలను,కృషిని ముమ్మరం చేద్దాం ఆయన ఆశయాల కోసం పోరాడుదాని విద్యార్థులు యువతరానికి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గురువారం ఉదయం పది 30 నిమిషాలకు తిరుపతి బైరాగి పట్టెడి గంధమనేని శివయ్య భవనం వద్ద భగత్ సింగ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఆధునిక,సమైక్య భారతదేశాన్ని నిర్మించుకునే కృషికి బీజం వేసినవాడు భగత్‌సింగ్. భారత జాతీయోద్యమంలో ఒక పెద్ద మథనం జరుగుతున్న కాలమది. 1920-21లో సహాయ నిరాకరణోద్యమానికి గాంధీజీ పిలుపునిచ్చారు. ఆ ఉద్యమం దేశవ్యాప్తంగా సాగుతున్న కాలంలోనే 'చౌరీ చౌరా' ఘటన జరిగింది.ఈ ఘటనతో గాంధీజీ,భావి పాలక వర్గాలు ఒక్కసారి ఉలిక్కిపడి అప్రమత్తం అయ్యారు. దేశ ప్రజలలో లేస్తున్న విప్లవ వెల్లువను అదుపు చేయకపోతే తమకు భవిష్యత్తులో ప్రమాదం తప్పదని భావించారు.ఆ విప్లవ జ్వాల చెలరేగితే దేశాన్ని బ్రిటిష్ వలస పాలనా బంధాల నుండి విముక్తి చేయడంతోబాటు స్వదేశీ దోపిడీ వర్గాలను కూడా విడిచిపెట్టదని గ్రహించారు.అందుకే గాంధీజీ తాను 'హిమాలయ పర్వతమంత తప్పు' చేశానని ప్రకటించి సహాయ నిరాకరణోద్యమాన్ని విరమించారు. ఈ విధంగా ఉద్యమాన్ని ఉపసంహరించడంపై ఆనాటి విప్లవకారులే కాక పలువురు కాంగ్రెస్ నేతలు సైతం గాంధీజీని ప్రశ్నించారు.అప్పటికి జైలు నిర్బంధంలో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ లేఖ రాస్తూ ఆ ఉద్యమానికి ప్రజల నుంచి అనూహ్యమైన, విస్తృతమైన స్పందన వచ్చిందని...దానిని ఉపసంహరించడంతో తానెంతో నిరాశ చెందానని అన్నారు. దీని పర్యవసానంగా నిరాశ ,నిస్పృహల్లో కూరుకు పోయిన యువత, బ్రిటిష్ వారిపై పోరాటాన్ని ముందుకు కొనసాగించే ప్రత్యామ్నాయ మార్గాలను వెతకనారంభించారు.ఈ నేపథ్యంలో భగత్‌సింగ్, అతని సహచరులు ముందుకు వచ్చి ఒక స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. స్వాతంత్ర్యానంతర కాలంలో సైతం దానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. తన సహచరులతో పాటు భగత్‌సింగ్ రాజ్ గురు సుఖదేవులను ఉరి తీయండి జరిగిందన్నారు. నేడు దేశంలో ఆకలి దారిద్రం నిరుద్యోగం విలయ తాండవం చేస్తున్నాయి దీనికి ఊతమిచ్చే విధంగా ప్రభుత్వాలు కూడా వ్యవహరిస్తున్నారు. ప్రపంచ దేశాల ఆహార సూచికలో భారత్ 101వ స్థానానికి దిగజారింది అన్నారు నేటి దేశంలో మహిళలకు దళితులకు గిరిజనులకు భద్రత కరువైంది అన్నారు. ఆకలి లేని సమాజం కావాలని పెద్ద ఎత్తున పోరాటానికి నాంది పలకాలని విజ్ఞప్తి చేశారు.తిరుపతిలో భగత్ సింగ్ పేరుతో భగత్ సింగ్ చేయుట ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అదేవిధంగా భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి అనేకమందికి రక్తదానం చేయడం జరుగుతున్నది పేద విద్యార్థులకు భగత్ సింగ్ ఉచిత ట్యూషన్ పేరుతో వందల మందికి విద్యాదానం చేయడం జరుగుతున్నది ఉచిత ట్యూషన్స్ నిర్వహించడం జరుగుతున్నది. ఆయన కలలు కన్న సమాజం నిర్మాణం కోసం మరో ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. లిఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జె విశ్వనాథ్ జిల్లా కార్యవర్గ సభ్యులు కేతారి రాధాకృష్ణ కే కుమార్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండి చలపతి ఉదయ్ సురేష్ ప్రవీణ్ యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ నాగరాజు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే రాధాకృష్ణ కే కుమార్ రెడ్డి మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి నదియా ఏఐటియుసి నగర అధ్యక్షుడు కే వై రాజా ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజ్ డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి కాలయ్య గోవింద్ స్వామి రామచంద్రయ్య నగర అధ్యక్షులు మంజులమ్మ ప్రమీల హరిత సూరి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

ఆర్డీవో రామారావుకు పాత్రికేయుల వినతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దీర్ఘ కాలికంగా పెండింగులో ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ నేతలు విజ్ఞప్తి చేశారు. 'సేవ్ జర్నలిజం' దినోత్సవం పురస్కరించుకుని ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో కేఎస్ రామారావును కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ... కార్పో రేట్ శక్తుల నుంచి పత్రికా రంగాన్ని కాపాడాలని కోరారు. సంపాదకులు, పాత్రికేయుల స్వేచ్ఛను కాపాడాలన్నారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా చూడాలని... ఉపా చట్టం నుంచి పాత్రికేయులకు రక్షణ కల్పించాలని... కేంద్ర మీడియా అక్రిడి టేషన్ కమిటీ పునరుద్ధించాలని... కేంద్రం, రాష్ట్రాల్లో జర్నలిస్టుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని... పత్రికా స్వేచ్ఛను పరిరక్షించాలని... కొవిడ్ సమయంలో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పాసులను తక్షణం పునరుద్ధరించాలని... కొవిడ్ తో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. 2023వ సంవత్సరానికి అక్రిడిటేషన్ కమిటీలో జర్నలిస్ట్ యూనియన్ లను భాగస్వామ్యం చేసి నూతన అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. ఆర్టీసీ బస్ పాస్ లు తమిళనాడు తరహాలో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సు లలో ప్రయాణించే సదుపాయం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇక శ్రీకాళహస్తిలో ప్రెస్ క్లబ్ శాశ్వత భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని... జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో కేఎస్ రామారావు మాట్లాడుతూ... ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కామేష్, సీనియర్ పాత్రికేయులు రహంతుల్లా, ఎంవీ రమణ, వలిపి శ్రీరాములు, కాకి అంకయ్యతో పాటు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి, బత్తెయ్య, కోట చంద్రశేఖర్, సూరి, హరిబాబు, చంద్ర, శేఖర్, మోహన్ రాజ్, ధనశేఖర్, ముని తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన

విశాలాంధ్ర- గూడూరు : జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (గూడూరు డివిజన్ శాఖ), ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు షేక్. జమాలుల్లా మాట్లాడుతూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అనుబంధ సంస్థ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 'సేవ్ జర్నలిజం డే' ని నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట డిమాం డ్లసాధనకై నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దేశం లోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనిశ్చిత మీడియా పరిస్థితి, సమస్యలను ఎత్తిచూపడానికి దేశవ్యాప్తంగా ఐజేయూ, రాజ్యాంగ సంఘాలు ఈ 'సేవ్ జర్నలిజం' దినోత్స వాన్ని పాటిస్తున్నాయన్నారు. పాలక శక్తుల ఇష్టాయిష్టాలకు లొంగని స్వతంత్ర జర్నలిస్టులు, మీడియా సంస్థల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల అసహన వైఖరి పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నామన్నారు.ముఖ్యంగా బడా కార్పొరేట్ సంస్థల బారి నుండి మీడియాను కాపాడా లన్నారు. సంపాదకులు, జర్నలిస్టుల స్వతంత్రతను కాపాడాలన్నారు. ప్రతీకార రాజకీయాల నుండి ప్రకటనల జారీని తొలగించాల న్నారు.సమ సమాజ స్థాపనకు కృషి చేస్తున్న జర్నలిస్టులపై యూఏపీఏ, దేశద్రోహం వంటి క్రూరమైన చట్టాలను అపాదించడం ఆపాలన్నారు. జర్నలిస్టులు దేశ వ్యతిరేకులుగా పేర్కొనడం మానుకోవాలన్నారు. ఐటీ నిబంధనల ముసుగులో డిజిటల్ మీడియాకు సమస్యలు సృష్టించకూడదన్నారు. మీడియాకు సంబంధించిన అన్ని అంశాలను అధ్యయనం చేసేందుకు వెంటనే మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ), సెంట్రల్ మీడియా అక్రిడిటేషన్ కమిటీలో అన్ని గుర్తింపు పొందిన జర్న లిస్టు యూనియన్‌ల ప్రాతినిధ్యాన్ని పునరుద్ధరించాలన్నారు. సీనియర్ పాత్రికేయులు ఉడతా శరత్ యాదవ్ మాట్లాడుతూ జర్నలిస్టులు, మీడియా సంస్థలపై దాడులను ఆపాలన్నారు. కేంద్రం, రాష్ట్ర స్థాయిలో కూడా జర్నలిస్టుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు.రైల్వేలో అన్ని రాయితీలను పునరుద్ధరించాలన్నారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్‌ను మంజూరు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అన్ని ఇతర సౌకర్యాలను పునరుద్ధరించాలన్నారు. ఆయా డిమాండ్లను పరిశీలించి సానుకూలంగా స్పందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఓ ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. అంతకుముందు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి, జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలు, టీవీ ఛానెళ్ల ప్రతినిధులు బాలకృష్ణ, రమేష్, ప్రభుదాస్, వెంకటేష్, భవానీ, ఖాదర్, కిషోర్ నాయుడు, గోపి తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి వితరణ



విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి సహకారంతో గురువారం తొట్టంబేడు మండలం చిట్టత్తూరు, శ్రీకాళహస్తి పట్టణంలోని రాజా ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ప్యాడ్, పెన్, పెన్సిల్ అందజేశారు. పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలని కోరుకున్నారు. విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టీయూ నేత రాపూరు సుబ్రహ్మణ్యం, బాలాజీ రెడ్డి, ధన శేఖర్, సుబ్రహ్మణ్యం, వరప్రసాద్, వాసు, పూర్ణ, మయూర్, గిరి, మనోజ్, హరీష్, దినేష్, లితీష్, వినయ్, ధనుష్, కలవగుంట భరత్ రెడ్డి యువత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించిన మస్తాన్ యాదవ్



విశాలాంధ్ర -వెంకటగిరి : వెంకటగిరి మండలం,పారువోలు గ్రామం హరిజనవాడ కి చెందిన దండోలు కిష్టయ్య ఇటీవల హత్తికు గురై మరణించిన విషయం తెలుసుకున్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ ఈ రోజు సాయంత్రం గురువారం పారువోలు హరిజనవాడలో వారి స్వగృహానికి వెళ్లి కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లికిష్టయ్యకి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, స్నేహితులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన డాక్టర్



విశాలాంధ్ర -వెంకటగిరి : గూడూరు రోడ్డు బంగారు పేట తెలుగుగంగ కాలువ వద్ద కారును బైక్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వెంకటగిరి మున్సి పాలిటీ బొగ్గుల మిట్టకు చెందిన "గంజి భారతి" అనే మహిళ తలకు తీవ్ర గాయమైంది అదే రూట్ లో వెళుతున్న డాక్టర్ మస్తాన్ యాదవ్ ప్రమాదం జరిగిన మహిళకు వైద్య పరంగా ఆలోచన చేసి తన సొంత కారులో వెంకటగిరి గవర్నమెంట్ హాస్పిటల్ కి పంపారు.

మండల స్థాయి అధికారులతో సమావేశం

విశాలాంధ్ర -వెంకటగిరి : ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు,వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ వెంకటగిరిలోని వారి నివాసంలో డక్కిలి మరియు బాలయపల్లి మండల స్థాయి అధికారులతో సమావేశం ఏర్పరిచిన్నారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 24 తేది నుండి జరుగు గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయవలసినదిగా ఆదేశించారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ ఆధునికరణ

రూ.40 లక్షలతో పనులు : పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధాలయమైన ఊరందూరు గ్రామంలో వెలిసి ఉన్ననీలకంఠేశ్వర ఆలయ ఆధునీకరణ పనులు రూ.40 లక్షలతో చేపడుతున్నట్లు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధాలయమైన ఊరందూరు గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ ఆధునికరణ జీర్ణోద్ధరణ పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు నిర్వహించారు. పురాతన ఆలయ ఆధునీకరణ పనులు 40 లక్షలతో చేపట్టారు. శ్రీకాళహస్తి ఊరందూరు గ్రామంలో వెలిసి ఉన్న పురాణ ప్రసిద్ధమైన శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయాన్ని ఆధునికరించి మహా కుంభాభిషేకం చేయాలని శ్రీకాళహస్తి ఆలయ ధర్మకర్తల మండలి నిర్ణయించింది. శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయం మహా కుంభాభిషేకం నిర్వహించి సుమారు 30ఏళ్ల అవుతున్న సందర్భంగా ఆలయానికి పూర్వ వైభవం వచ్చే విధంగా మహా కుంభాభిషేకం నిర్వహించాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ సంకల్పించి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సహకారంతో ఆలయ ఆధునికరణకు రూ.40 లక్షలు మంజూరు చేయించారు. ఈ పనులు చేపట్టడానికి గురువారం భూమి పూజ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు నిర్వహించారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు ముద్దుసూదన్ రెడ్డి ఆదేశాలతో ఆలయం లోపల ఫ్లోరింగ్ వేయడం, ఆలయ పై భాగంలో లీకేజీ నివారించే నూతన స్లాబ్ ఏర్పాటు చేయడం వంటి వివిధ పనులను ప్రతిపాదించారు. అలాగే ఆలయం ముందు భాగంలో ఉన్న ఆరుద్ర ఉత్సవ మండపాన్ని తొలగించి నూతనంగా పునర్నిర్మాణం చేయాలని ప్రతిపాదించారు. అయితే ఈనెల 29వ తేదీన ఆరుద్ర ఉత్సవం దృష్ట్యా ఈ మండపం పనులను ఉత్సవం తర్వాత నిర్వహించాలని నిర్ణయించారు. మూడం రానున్న దృష్ట్యా భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఆరుద్ర ఉత్సవం తర్వాత పనులను ముమ్మరం చేయనున్నారు. తరగతి నా పనులు పూర్తి చేసి మహా కుంభాభిషేకం నిర్వహిస్తామని దేవస్థానం చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంజనీరింగ్ అధికారులు, ఈ ఈ మురళీధర్ రెడ్డి, డిఇ శ్రీనివాసులు రెడ్డి, ఎఇ రాజా పవన్ కళ్యాణ్ స్థపతి కుమార్, సబ్ టెంపుల్ ఇంచార్జ్ లక్ష్మయ్య, మరియు దేవస్థాన అధికారులు బాలాజీ దేవస్థాన అర్చకులు జనార్దన్ స్వామి, గిరి స్వామి గ్రామ పెద్దలు తులసిరాం రెడ్డి, పోలి రెడ్డి, చంద్రారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, రామిరెడ్డి, కృష్ణయ్య, గోపి గౌడ్, నీలకంటారెడ్డి, గురవయ్య, అడ్వకేట్ ధర్మయ్య, శ్రీనివాసులు రెడ్డి, రామచంద్ర రెడ్డి, మురళి, రంగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ పోరాటలే స్ఫూర్తి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : దేశం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన భగత్ సింగ్, సుఖదేవ్ ల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకుని నేటితరం ముందుకు సాగాలని సిపిఎం డివిజన్ ఇంచార్జి అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం భగత్ సింగ్, సుఖదేవ్ ల 92వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ దేశం నేడు మతోన్మాద, కార్పొరేట్ శక్తుల కబంధ హస్తాల్లో నలిగిపోతోందన్నారు. ఆనాడు దేశం కోసం తెల్ల దొరలకెదురొడ్డి ప్రాణాలను సైతం త్యజించిన భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని దేశాన్ని కాపాడుకోవాల్సిన సామాజిక బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ నాయకుడు షరీఫ్, సీపీఎం పట్టణ కార్యదర్శి గంధం మణి, పి. రాజా, కుమార్, వెలివేంద్రం, ఈశ్వరయ్య అన్వర్ బాషా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల విజయ సాధనే విజయ సోపానం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ప్రణాళిక ప్రకారం చదవడంతో పాటుగా చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే విద్యార్థులు పరీక్షలు ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు లక్ష్య సాధనలో ఎన్నో రకాల అడ్డంకులు వస్తుంటాయి వాటికి ఎదురీదుతూ పరిష్కరించుకుంటే ముందుకు వెళ్ళగలిగిన వారి విజేతలు అవుతారు. విద్యార్థులు ఏటా పరీక్షలు ఎదుర్కోవడం సహజం ఈ క్రమంలో కొందరు ఒత్తిడికి గురవుతుంటారు మరి కొంతమంది అలవోక గా లక్ష్య సాధన చేరుకుంటారు అందులో భాగమే 10వ తరగతి విద్యార్థుల విజయ సాధన తో సాధ్యపరచుకొనుటకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు గురువారం విజయ సాధన పరీక్షలు కఠోర సాధన చేస్తున్న దృశ్యం గత రెండు సంవత్సరాలు కరోనా వల్ల విద్య వ్యవస్థ అతలాకుతలమైన సంగతి అందరికీ తెలిసింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని జిల్లా ఉన్నత స్థాయి అధికారులు విజయ సాధన కార్యక్రమంతో విద్యార్థులలో వారి సామర్థ్యాలు పెంపొందించుకునేందుకు ప్రత్యేకమైన తరగతులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ ఉత్తమ ఫలితాలు సాధనకై కృషి చేస్తున్నారు పాఠశాలలో సుమారు 162 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు విజయ సాధన పరీక్షలు 24 వ తేదీకి పూర్తవుతాయి విద్యార్థులు రానున్న ఏప్రిల్ 3వ తేదీ జరిగే పదో తరగతి పరీక్షలకు చివర పరీక్షలుగా భావించి విద్యార్థులు రేయింబవళ్లు కష్టపడుతు న్నారు. ప్రతి పాఠ్యాంశం లోనుండి బోధించిన విధానంపై విజయ సాధన పరీక్షలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, గణిత శాస్త్రం 18సార్లు , భౌతిక శాస్త్రం జీవనశాస్త్రం మొత్తం కలిపి 20 సార్లు, సాంఘిక శాస్త్రం 8, తెలుగు 11, ఆంగ్లం 17, పర్యాయాలు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు, ఈ పరీక్షలు తిరుపతి జిల్లా అధికారి శేఖర్ బాబు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నారు. విద్యార్థులలో అనుకున్న ఫలితాలు రాబట్టుటకు వెనుకబడిన విద్యార్థుల గుర్తించి వారి సామర్థ్యాలను పెంచుటకు దశల వారి విభజించి విద్యార్థుల సామర్థ్యాలను కోల్పోయిన వారిని తిరిగి వారి శక్తిని పునర్దించు కునేందుకు విజయ సాధన తో సాధ్యపడుతుంది. ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థుల సామ ర్థ్యాలు పెంచుటకు ఇంటి వద్దకు వెళ్లి తల్లిదండ్రులతో సైతం అవగాహన కల్పించి టీవీలకు దూరం చేస్తూ విద్యార్థులు సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా అవగా హన సదస్సు ఏర్పాటు చేశారు. సామర్థ్యాలు లోపించిన వారిని గుర్తించి మెరుగుపరిచేందుకు ప్రత్యేక అధనపు తరగతులు నిర్వహించి. విజయ సా ధన పరీక్షల ద్వారా తల్లిదండ్రులకు వారి ఇంటింటికి వెళ్లి విద్యార్థుల ప్రోగ్రెస్ చూపించి సామర్థ్యాన్ని మెరుగు పరిచే విధంగా ప్రధానోపాధ్యాయురాలు ఎల్. విజయ్ కుమారి చర్యలు చేపట్టారు.

PUBLIC NOTICE

Known to all that applicant Kotrapakam Jyothi kumar, S/o. K.Kailasam, Co-Applicant-1 Kotra pakam Jayapal, S/o. K. Kailasam, Co-Applicant-2 K.Kailasam S/o Late K.Chengareddy and Co-Applicant-3 K.Muragamma W/o K.Kailasam have been sanctioned a Housing Loan by Repco Home Finance Ltd., for Construction of House in Tirupati, Tirupati District, Puttur Sub-District, Narayana vanam Mandal, No.31, Thoruru Group, Kondala cheruvu village accounts, wet Survey No.300-1A1 total Ac.0.84 Cents in that site in Plot No.2 bounded on the **East:** 20 feet Street, **South:** Plot No.3 of Karthik; **West:** Site of Govindaswamy Reddy; **North:** Plot No.1, In between measuring: East-west northern side 43 feet or 13.106 mts.; East-west southern side 46 ft. or 14.020 mts.; North-south 24 ft. or 7.315 mts.; Admeasuring 1068 Sq. feet or 118.66 Sq. Yards. is in favor of K.Kailasam S/o Late Chengareddy and the same to mortgaged by K.Kailasam S/o. Late K.Chengareddy in favour of Repco Home Finance ltd., Tirupati Branch to avail Housing loan for Construction of house of Rs.14,04,242/- anybody having interest or claims over the property shall intimate to us with in 7 days from the date of this publication in writing.

A.SURESH, LLM., MBA., Advocate
Office :Door No.19-42-S8-620, Raja Reddy Colony, S.T.V. Nagar, Tirupati 517 501.